ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 1 ఆగస్టు 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ఎగువమనేరుకు జలకళ



గంభీరావుపేట జూలై 31 (ప్రజా జ్యోతి) :రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మం డలం నర్మాల ఎగువ మానేరుకు నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నర్మాల ఎగువ మానేరుకు కామా రెడ్డి జిల్లా పాల్వంచ వాగు, సిద్దిపేట జిల్లా కూడలి




# రాజీవ్ యువ వికాసం ఎప్పుడు?




- రెండేళ్లు గడిచినా యువతకు అందని రుణాలు
- కరీంనగర్ జిల్లాలో 57,965 మంది దరఖాస్తుదారుల నిరీక్షణ

కరీంనగర్, జూలై 31 (ప్రజాజ్యోతి ): నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రూ.6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ, రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి నియోజకవర్గంలో 4 వేల నుంచి 5 వేల మంది యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకాన్ని అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, ఉప ముఖ్యమంత్రి

# రూ.5 లక్షలు ఇవ్వలేదని మామ ఇంటికే కన్నం వేసిన అల్లుడు

- భగత్‌నగర్ కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు
- నమ్మిన అల్లుడే దోపిడీకి స్కెచ్
- మీరట్ గ్యాంగ్‌తో ఇంటిపై దాడి
- ముగ్గురు అరెస్ట్, నగదు, బంగారం, వెండి స్వాధీనం




కరీంనగర్ క్రైం, జూలై 31, (ప్రజాజ్యోతి): నగరంలోని భగత్‌నగర్‌లో వృద్ధుడి ఇంట్లో జరిగిన సంచలనాత్మక దోపిడీ కేసును పోలీసులు కేవలం కొద్ది రోజుల్లోనే ఛేదించారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు, ఈ కేసులో అత్యంత సంచలన విషయం ఏమిట ంటే... బాధితుడి సొంత అల్లుడు, మనవడే దోపిడీకి ప్రధాన సూత్రధారులుగా తేలడం.

# మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



అదనపు కలెక్టర్ బి. శ్రీరాములులి
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశంలో అదనపు కలెక్టర్

# నంది మేడారం పీఏసీఎస్ సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగవంతం చేయాలి



# శ్రీరాములపల్లిలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**– మహిళల ఆరోగ్యం, సీజనల్ వ్యాధులపై అవగాహన –– ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ**

**ఇల్లందకుంట, జూలై 31 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఉచిత వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని శ్రీరాములపల్లి గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య రవికుమార్ అన్నారు. ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఆమె పేర్కొన్నారు. బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరాములపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో హనుమకొండ లక్ష్మీనరసింహా లూమినస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రోజూ తగిన మోతాదులో మంచినీరు తాగాలని, నీరు తక్కువగా తీసుకోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచించారు. శిబిరంలో పాల్గొన్న డాక్టర్ తేజస్విని మహిళలు ఇంటి పనులకు మాత్రమే పరిమితం కాకుండా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గర్భసంచికి సంబంధించిన సమస్యలు, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కలిగి ఉండాలని



వివరించారు. కారోబార్ తిప్పారపు వీరన్న మాట్లాడుతూ గ్రామ మహిళలు ఎదుర్కొంటున్న మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలపై వైద్యులు సమగ్రంగా అవగాహన కల్పించి, అవసరమైన వారికి షుగర్, రక్తపోటు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా, లూమినస్ హాస్పిటల్ వైద్యులు సంకీర్తన, పీఆర్వో బిక్షపతి, సంపత్ రెడ్డి, రాజేష్, సిబ్బంది ప్రసన్న, భారతి, కృష్ణవేణి, గ్రామ ఉపసర్పంచ్ ఇంగ్లే లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి సుమలత, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి గొడుగు మానసతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్

**– అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**
**– సరైన పత్రాలు లేని 39 ద్విచక్ర వాహనాలు గుర్తింపు.**
**– వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు**



**కొనరావుపేట, జూలై.31(ప్రజాజ్యోతి)**జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం వేములవాడ డీఎస్పీ ఆధ్వర్యంలో కొనరవుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి మరియు కమ్మరి పేట తండాలల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 39 ద్విచక్ర వాహనాలను గుర్తించి,సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సవ రాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబ దతాయని హామీ ఇచ్చారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో. చందుర్తి సర్కిల్ సి.ఐ రవీందర్, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, రమేష్, మోతిలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలి

**– వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత**

**సుల్తానాబాద్, జూలై 31 ( ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పట్టణ స్మశాన వాటికలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు చెత్తాచె దారం, వర్షపు నీటి నిల్వలను వెంటనే తొలగించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్మశాన వాటికను పరిశీలించిన ఆమె, స్నానాల స్థలం, బాత్రూములు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, చెత్త, వ్యర్థ పదార్థాలు వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



చేయాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్‌కు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికను పరిశుభ్రంగా, అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

# సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**– మెడికవర్ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం**



**ధర్మారం,జూలై 31(ప్రజా జ్యోతి ):**ధర్మారం మండలంలోని ఖమ్మరి ఖాన్‌పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించింది. శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా రక్తపోటు (బీపీ),మధుమేహం (షుగర్),గుండె సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.వైద్య నిపుణులు రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. ఈ శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని నిపుణుల సలహాలు పొందారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినం దనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన మెడికోవర్ ఆసుపత్రి కరీంనగర్ వైద్య బృందానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

## అధిక వరి వద్దు ఆరుతడి పంటలే ముద్దు

**జి ప్రవీణ్ వ్యవసాయాధికారి**

**ఇల్లంతకుంట జూలై 31(ప్రజాజ్యోతి)**అధిక వారి వద్దు ఆరుతడి పంటలే ముద్దు అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రైతు సోదరులకు మండల వ్యవసాయాధికారి . జి ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు శుక్రవారం రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రవీణ్ మాట్లాడుతూ నిన్న మొన్న కురిసిన తేలికపాటి వర్షానికి రైతు సోదరులు వరి నాట్లు వేసే దిశక వెళ్తున్నారు వున్నా తేలికపాటి వర్షపు నీటికి వరి వేసినట్లు ఐతే చివరి దశలో నీరు అందక అధికంగా నష్టపోవలసి వస్తుందనీ చివరి దశలో అనగా (వరి గింజ పాలుపోసుకొని గింజ గట్టి పడే సమయం) నీరు ఇవ్వకుంటే పంటకాలం మొత్తం పెట్టిన పెట్టుబడి నష్టపోవలసి వస్తుందనీ కావున పడిన తేలికపాటి వర్షాన్ని ఒడిసి పట్టుకొని భూములోనే ఇంకే విదంగా పొలంలో ఫార్మ్ పాండ్ గాని బోర్ వెల్ రీఛార్జ్ పిట్ కానీ తవ్వుకొని పడిన కొద్దీ వర్షపు నీటిని భూమిలోనే ఇంకించుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయనీ ఇప్పుడు పడిన వర్షానికి తక్కువ నీటితో పండే ఆరు తడి పంటలు కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగులు, కొర్రలు వంటి పంటలు 3 ఎకరాల వరకు పండించవచ్చునని ఎవరైనా రైతు సోదరలకు కంది విత్తనాలు అవసరం ఉన్నచో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో 25% సబ్సిడీ తో అందుబాటులో వున్నాయని రైతులు అవకాశాన్ని వినియోగించుకోగలరనీ కోరారు

## ధాన్యం కుంభకోణంపై విచారణ జరపాలి



సుల్తానాబాద్, జూలై 31:( ప్రజా జ్యోతి) పెద్దపల్లి ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్ వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని బీజేపీ నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సుల్తానాబాద్‌లో వైశ్య భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులను అదనపు తూకాలతో నష్టపరిచారని ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, త్వరలోనే సీబీఐ, ఈడీ అధికారులకు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వాన్ని విజిలెన్స్ విచారణకు కోరాలని సవాల్ విసిరారు. రైతుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమేనని, ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరగలేదని రైస్ మిల్లర్లు రైతుల మధ్యకు వచ్చి నిరూపించాలని సవాల్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కందుల శ్రీనివాస్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో గోరింటాకు సంబరాలు



సుల్తానాబాద్, జూలై 31 ( ప్రజా జ్యోతి): సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ బద్ధంగా గోరింటాకు వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గోరింటాకు శరీరానికి చల్లదనాన్ని అందించడంతో పాటు వేడిని తగ్గించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆషాఢ మాసంలో మహిళలు సామూహికంగా జరుపుకునే ఈ వేడుక భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. డిజిటల్ యుగంలో సంప్రదాయాల పట్ల అవగాహన పెంచేందుకు ఆల్ఫోర్స్‌లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీంతో విద్యార్థుల్లో సంస్కృతి, వారసత్వంపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. వివాహాలు, శ్రావణమాసం, బతుకమ్మ, వరలక్ష్మి వ్రతం వంటి శుభ సందర్భాల్లో గోరింటాకు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ అక్రమాలపై సంచలన ఫిర్యాదు

-నా పేరుతో వేరే వాళ్లు పని చేశారు

- డబ్బులు ఫీల్డ్ అసిస్టెంట్‌కే ఇచ్చాను: సత్తెమ్మ

-అదనపు పీడీ మల్లేశంకు స్వయంగా హాజరై వివరణ



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 31 ప్రజాజ్యోతి:** పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాల వ్యవహారంలో కొత్త పరిణామం చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన సుద్దాల సత్తెమ్మ శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అదనపు పీడీ మల్లేశంను స్వయంగా కలిసి వివరణతో కూడిన ఫిర్యాదు అందజేశారు. గతంలో గ్రామానికి చెందిన కొందరు ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలు జరిగాయని డీఆర్‌డీఓ పీడీకి ఫిర్యాదు చేయగా, తన పేరు, జాబ్‌కార్డు, బ్యాంకు ఖాతా ద్వారా 2021 నుంచి 2026 వరకు 127 రోజుల పని చేసినట్లు నమోదు చేసి రూ.34,018 కూలీ చెల్లింపులు జరిగినట్లు పేర్కొన్నారని ఆమె తెలిపారు. విచారణకు ముందు రోజు ఫీల్డ్ అసిస్టెంట్ తనను కలిసి, విచారణలో ఎలాంటి విషయాలు చెప్పొద్దని బెదిరించాడని, నిజాలు చెబితే డబ్బులు తానే తిరిగి చెల్లించాల్సి వస్తుందని, తనతో పాటు కుటుంబ సభ్యుల జాబ్‌కార్డులు కూడా తొలగిస్తారని హెచ్చరించడంతో భయపడి వాస్తవాలు చెప్పలేకపోయానని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను 2021 నుంచి ఇప్పటి వరకు వయోభారం, అనారోగ్య కారణాలతో ఉపాధి హామీ పనులకు వెళ్లలేదని, తన పేరుతో వేరే కూలీలు పని చేశారని, తన ఖాతాలో జమ అయిన సొమ్మును ఫీల్డ్ అసిస్టెంట్ సూచన మేరకు అతనికే అందజేశానని తెలిపారు. ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు పీడీ మల్లేశంను కోరినట్లు తెలిపారు.

**"నాకు న్యాయం చేయాలి"**

తన పేరు, జాబ్‌కార్డు దుర్వినియోగం చేసి అక్రమాలకు పాల్పడ్డ వారిపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుద్దాల సత్తెమ్మ అధికారులను కోరారు.-

- సత్తెమ్మ

## సుల్తానాబాద్ పోలీసులను సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు



సుల్తానాబాద్, జూలై 31( ప్రజా జ్యోతి): ఇటీవల సుల్తానాబాద్ పట్టణంలోని బాలసదనం నుంచి పారిపోయిన ఇద్దరు మైనర్ బాలికలను 12 గంటల్లోనే సురక్షితంగా గుర్తించి రక్షించిన పోలీసు అధికారులను అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్‌తో పాటు పోలీసు సిబ్బందికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నాలుగు ప్రత్యేక బృందాలతో బాలికలను వేగంగా గుర్తించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, ఆది జాంబవ అరుంధతి రాష్ట్ర నాయకుడు కోటగిరి పాపయ్య, మాజీ ఎంపీటీసీ సంకెనపల్లి లక్ష్మయ్య, జిల్లా నాయకుడు క్యాదాసి చంద్రమౌళి, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, న్యాతరి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు ఆరేపల్లి ఇల్యారావు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకముందే బాలికలను సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమని ప్రశంసించారు.

## తాటిచెట్టు పై నుంచి పడి గీతా కార్మికుడు గాయపాటు

-బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని గౌడ సంఘం డిమాండ్



**పెద్దపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి మండలంలోని భోజన్నపేట గ్రామానికి చెందిన గీతా కార్మికుడు బాలసాని సమ్మయ్య గౌడ్ బుధవారం సాయంత్రం వృత్తి రీత్యా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై గౌడసంగం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి నిర్వహణలో ప్రమాదానికి గురైన బాలసాని సమ్మయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు కుటుంబానికి తగిన నష్టపరిహారం మంజూరు చేయాలని ంాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీతా కార్మికులు జీవనోపాధి కోసం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారని, ఇటువంటి ( పమా దాలు చోటుచేసు ఎకున్నప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని గౌడసంగం నాయకులు విజ్ఞప్తి చేశారు.

# రూ.5 లక్షలు ఇవ్వలేదని మామ ఇంటికే కన్నం వేసిన అల్లుడు

- భగత్‌నగర్ కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు
- నమ్మిన అల్లుడే దోపిడీకి స్కెచ్
- మీరట్ గ్యాంగ్‌తో ఇంటిపై దాడి
- ముగ్గురు అరెస్ట్, నగదు, బంగారం, వెండి స్వాధీనం




కరీంనగర్ క్రైం, జూలై 31, (ప్రజాజ్యోతి): నగరంలోని భగత్‌నగర్‌లో వృద్ధుడి ఇంట్లో జరిగిన సంచలనాత్మక దోపిడీ కేసును పోలీసులు కేవలం కొద్ది రోజుల్లోనే ఛేదించారు.శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు,ఈ కేసులో అత్యంత సంచలన విషయం ఏమిట ంటే... బాధితుడి సొంత అల్లుడు, మనవడే దోపిడీకి ప్రధాన సూత్రధారులుగా తేలడం. కుటుంబ సభ్యుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, ఇంటి పరిస్థితులు, నగదు, ఆభరణాలు ఎక్కడ ఉంచుతారనే పూర్తి సమాచారం తెలుసుకున్న అల్లుడు, ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన తన సహచరులతో కలిసి దోపిడీకి పక్కా ప్రణాళిక రచించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.కరీంనగర్ భగత్‌నగర్‌లో నివాసముంటున్న 80 ఏళ్ల ఎం.డి. అజ్మత్ అలీ ఇంట్లో జూలై 21, 22 తేదీల మధ్య రాత్రి జరిగిన దోపిడీ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. డమ్మీ పిస్టళ్లు, కత్తులతో ఇంట్లోకి చొరబడిన నిందితులు కుటుంబ సభ్యులను బెదిరించి, వారి చేతులు, కాళ్లు కట్టి నగదు, బంగారం, వెండి ఆభరణాలు, మొబైల్ ఫోన్లు దోచుకెళ్లారు. అనంతరం ఇంటి ప్రాంగణంలో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను కూడా ఎత్తుకెళ్లి పరారయ్యారు.

**డిజిటల్ ఆధారాలతో నిందితుల జాడ...**

కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కరీంనగర్ పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలను క్షుణ్ణంగా విశ్లేషించారు. నిందితులు కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు ద్విచక్ర వాహనాలపై పారిపోయి, పెద్ద పాపయ్యపల్లి సమీపంలో వాటిని వదిలివెళ్లినట్లు గుర్తించారు. ఈ ఆధారాల ఆధారంగా ప్రత్యేక పోలీసు బృందాలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో విస్తృతంగా గాలింపు చేపట్టి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నాయి.

**అల్లుడి ఆర్థిక ఇబ్బందులే దోపిడీకి కారణం...**

పోలీసుల దర్యాప్తులో బాధితుడి అల్లుడు మొహమ్మద్ రాజావుద్దీన్‌కు తన భార్యతో కుటుంబ విభేదాలు ఉండడంతో కొంతకాలం బాధితుడి ఇంట్లోనే నివసించినట్లు తేలింది. ఆ సమయంలో ఇంటి పరిస్థితులు, విలువైన వస్తువులు ఎక్కడ ఉంచుతారనే విషయాలపై పూర్తిస్థాయి అవగాహన పొందాడు. బాధితుడి కుటుంబం అతనికి గార్మెంట్ వ్యాపారం ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం చేసినప్పటికీ వ్యాపారంలో నష్టపోవడంతో మరోసారి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరాడు. కుటుంబ సభ్యులు నిరాకరించడంతో దోపిడీకి పథకం రచించినట్లు పోలీసులు వెల్లడించారు.

**మనవడితో కలిసి కుట్ర...**

రాజావుద్దీన్ తన కుమారుడు అజీమ్ రజా, మీరట్‌కు చెందిన మరో ముగ్గురు సహచరులతో కలిసి పథకం వేసి జూలై 20న మీరట్ నుంచి తెలంగాణకు చేరుకున్నారు. అనంతరం భగత్‌నగర్‌లోని ఇంటిపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డారు.

**ముగ్గురు అరెస్ట్... భారీ స్వాధీనం...**

మీరట్‌లో అరెస్టు చేసిన ముగ్గురు నిందితుల నుంచి రూ.2.09 లక్షల నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన సొత్తు స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రధాన నిందితులు జైలులో

ప్రధాన నిందితులు రాజావుద్దీన్, అజీమ్ రజాలకు మీరట్‌లో పలు క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.తమ సహచరులు అరెస్టయ్యారని తెలుసుకున్న వీరిద్దరూ కరీంనగర్ పోలీసులకు చిక్కకుండా తమ పాత కేసుల్లో మీరట్ కోర్టులో లొంగి పోయి ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో జైలులో ఉన్నారు. వీరిని ట్రాన్సిట్ వారెంట్‌పై కరీంనగర్‌కు తీసుకువచ్చేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన దర్యాప్తు అధికారులు, ప్రత్యేక పోలీసు బృందాలను పోలీస్ కమిషన ర్ అభినందించారు. అలాగే నిందితులను గుర్తించి అరెస్టు చేయడం లో సహకరించిన మీరట్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# పైప్‌లైన్ నిర్మాణంతో నీరుకు శాశ్వత పరిష్కారం



సుల్తానాబాద్, జూలై 31 (ప్రజా జ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఏర్పడిన నీటి నిల్వల సమస్యపై సుల్తానాబాద్ మున్సిపల్ యంత్రాంగం వెంటనే స్పందించింది. మునిస్పల్ పరిధిలోని 15వ వార్డులో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ తిప్పరాజు రమేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం శాశ్వత పరిష్కారంగా నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టి సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, వేగోళం అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల--రవీందర్, కందునూరి కుమార్, గాజుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తత్రేయ ఆలయ నిర్మాణానికి 25001/- రూపాయలు విరాళం అందజేత



వేములవాడ,జూలై.31:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో మహారాజా ఫంక్షన్ హాల్ వద్ద నిర్మిస్తున్న శ్రీ సంతాన గణపతి శ్రీ దత్తాత్రేయుడు సరస్వతి దేవి కార్తవీర్యార్జునుడు సాయిబాబా ఆలయాల నిర్మాణానికి మై వే ములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తన పుట్టినరోజు సందర్భంగా 25001/-రూపాయలుదేవాల యఫౌండర్ ,ఈశ్వరగారి. నర హరి శర్మ అందజేసినట్లుమధు. మహేష్ తెలియజేశారు.

# నంది మేడారం పీఏసీఎస్ సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగవంతం చేయాలి

## -పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ధర్మారం,జూలై 31 (ప్రజా జ్యోతి): ధర్మారం మండలం నంది మేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న సోలార్ పవర్ ప్లాంట్‌ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.ప్లాంట్‌లో చేపడుతున్న నిర్మాణ పనులు,విద్యుత్ అనుసంధానం,ఇతర సాంకేతిక ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి శ్రీమాల,ధర్మారం తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్,డీసీఓ కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్, ధర్మారం ఏడీఏ సత్యనారాయణ, ఎన్పీడీసీఎల్,టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.ప్లాంట్‌లో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు,మిగిలిన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి త్వరితగతిన ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.సోలార్ పవర్ ప్లాంట్ పూర్తయిన అనంతరం పీఏసీఎస్‌కు విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు దీర్ఘకాలికంగా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అధికారులు పేర్కొన్నారు.పర్యావరణ హితంగా పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఎలాంటి జాప్యం లేకుండా మిగిలిన పనులను పూర్తి చేసి ప్లాంట్‌ను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.





# మున్నూరు కాపు సంఘం పేదలకు అండ

..జిల్లా అధ్యక్షులు జడల సురేందర్

బొగ్గుల తిరుపతి కుటుంబానికి రూ.20,500 సాయం



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ప్రజాజ్యోతి:** పేద కులబాంధవులకు అండగా నిలవడమే మున్నూరు కాపు సంఘం ప్రధాన లక్ష్యమని జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ పటేల్ అన్నారు. పెద్దపల్లి మండలం చందపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు గంగుల రాకేష్ పటేల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బొగ్గుల తిరుపతి కుటుంబానికి రూ. 20,500 ఆర్థిక సాయాన్ని జడల సురేందర్ పటేల్, రాష్ట్ర నాయకులు ఎల్. రాజయ్య పటేల్, అమీరిశెట్టి రామస్వామి పటేల్, జిల్లా, గ్రామ నాయకులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జడల సురేందర్ పటేల్ మాట్లాడుతూ పేద కులబాంధవులను ఆదుకోవడమే సంఘ ధ్యేయమని తెలిపారు. ప్రజాబలంతో ఎన్నికైన కమిటీలకే నాయకత్వ నైతిక హక్కు ఉంటుందని పేర్కొన్నారు. కులాభివృద్ధి పేరుతో ప్రకటనలకే పరిమితం కాకుండా ఆర్థిక సాయం ద్వారా ముందుండాలని సూచించారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి మున్నూరు కాపు సంఘం తక్షణమే అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజయ్య పటేల్ మాట్లాడుతూ జడల సురేందర్ పటేల్ నాయకత్వంలో ఇప్పటివరకు మూడు విడతల్లో పేద కుటుంబాలకు సాయం అందించినట్లు తెలిపారు. చందపల్లి గ్రామ కమిటీ చొరవతో ఈ కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. ప్రకటనలకే పరిమితమయ్యే నాయకులను నమ్మవద్దని, రానున్న ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాభిమానాన్ని నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అమీరిశెట్టి రామస్వామి పటేల్, జిల్లా నాయకులు పూదరి శ్రీనివాస్, ఉప్పు రాజ్‌కుమార్, వరాల సంపత్‌కుమార్, గణపతి రాజేష్, యువ నాయకులు అమీరిశెట్టి పూర్ణచందర్, మల్క విక్రాంత్, గ్రామ పెద్దలు లక్కాకుల లింగయ్య, పెర్క మల్లేశం, జాపతి రాజు, గాండ్ల శంకర్, జాపతి తిరుపతి, బొగ్గుల రవి, బొగ్గుల సధి, కుడిది ఉదయ్, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులపై ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ దాడులు.



**సుల్తానాబాద్, జూలై 31( ప్రజా జ్యోతి):** కష్టం మిల్లింగ్ సిఎంఆర్ ధాన్యం నిలువల్లో జరుగుతున్న అక్రమాలను వెలికి తీసేందుకు శుక్రవారం మండలంలోని కాట్నపల్లి శివారులో గల రెండు రైస్ మిల్లులలో ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి, తనిఖీలు చేపట్టారు. కరీంనగర్ రీజనల్ ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారి బస్వారెడ్డి ఆధ్వర్యంలోని టీం తనిఖీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ దినేష్ సిఐలు అనిల్ ప్రశాంత్ ఎస్సై రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములులి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశంలో అదనపు కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-31 ప్రజా జ్యోతి:** మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ప్రభుత్వం చేపడుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అలవర్చుకుంటూ మన చుట్టూ ఉన్న ఎవరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, యువత జీవితాలను మాదకద్రవ్యాల మహమ్మారి నాశనం చేస్తోందని, సరదా కోసం కూడా ఎటువంటి మత్తు పదార్థాలు లేదా చెడు అలవాట్లకు అలవాటు పడవద్దని సూచించారు. ఒకసారి మాదకద్రవ్యాలకు బానిసైతే వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, నిల్వ, అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాలు, రవాణా కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచే చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, కేసుల నమోదు, అవగాహన కార్యక్రమాలు, వివిధ శాఖల సమన్వయంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో ప్రజలకు రాజన్న దర్శనం ఏర్పాటు చెయ్యాలి



**వేములవాడ,జులై,31:ప్రజాజ్యోతి.** వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి సమయంలో పట్టణ ప్రముఖులు అఖిలపక్ష నాయకుల సమక్షంలో ఓపెన్ స్లాబ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసి దేవాదాయ శాఖ ప్రభుత్వం వారు వీలైనంత త్వరగా అనగా సమ్మక్క సారక్క లేదా శివరాత్రికి రాజన్న దర్శనం ఇస్తానని ఇప్పటివరకు ఎలాంటి దర్శనాల ఏర్పాట్లు కల్పించడం లేదు కావున శ్రావణమాసంలో వేములవాడ పట్టణ ప్రజల కైనా రాజన్న దర్శనం కచ్చితంగా అందించేలా చూడాలని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఆగమశాస్త్రం ప్రకారం ఆలయ అభివృద్ధి చేస్తానని చెప్పి ఇష్టానుసారంగా పనులను చేస్తున్నారని మండిపడ్డారు మంత్రులు వచ్చి రిబ్బన్లు కట్ చేసి ఓపెనింగ్ చేసి హడావిడి చేయడం తప్ప పట్టణ ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు ఆలయ శిఖరం కనిపియ్యకుండా నిర్మాణాలు చేపట్టడం సరికాదన్నారు ఎట్టి పరిస్థితుల్లో శ్రావణమాసం వరకు ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయించైనా పట్టణ ప్రజలకు అభిషేక ప్రియుడైన శివుడు రాజన్న దర్శనం కల్పించాలని అన్నారు లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు కార్యక్రమ అనంతరం దేవస్థానం ఈవో గారికి వినతిపత్రం ఈయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ రాష్ట్ర నాయకులు రేగుల రాజకుమార్ కోల కృష్ణస్వామినాయకులు పిన్నింటి హనుమన్లు రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజ్యం బోనాల శివ వాసం మల్లేశం గుడిసె మనోజ్ నామాల శేఖర్ మహంకాళి శ్రీనివాస్ బిల్లా కృష్ణ జవ్వాజి శేఖర్ చిక్కుడు మల్లేశం కటకం శ్రీనివాస్ నేరేళ్ల సాయి సగ్గు రాహుల్ జగన్నాథం శ్రీను కిరణ్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## హత్యాయత్నం కేసులో ఇద్దరికి మూడేళ్ల జైలు శిక్ష

**ధర్మారం, జూలై 31 (ప్రజా జ్యోతి):** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో 2019లో జరిగిన హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 10,200 జరిమానా విధిస్తూ నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత తీర్పు వెలువరించింది. పోలీసుల వివరాల ప్రకారం.. 2019 ఏప్రిల్ 27న కొత్తూరు గ్రామానికి చెందిన మేకల మల్లయ్యపై అదే గ్రామానికి చెందిన మీనుగు మల్లేష్, మీనుగు చంద్రయ్య పాత కక్షల నేపథ్యంలో ఇనుప బకెట్‌తో దాడి చేశారు. ఈ ఘటనపై అప్పటి ధర్మారం ఎస్ఐ కె. ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన నంది మేడారం కోర్టు జడ్జి సరిత సాక్ష్యాధారాలు,సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించి నిందితులు మీనుగు మల్లేష్,మీనుగు చంద్రయ్యలను దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో ప్రభుత్వ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఇూ్రా) రాకేష్ సమర్థవంతంగా వాదనలు వినిపించగా,కోర్టు విధుల కానిస్టేబుల్ సంతోష్ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించారు. వారి సమన్వయంతోనే నిందితులకు శిక్ష పడేలా జరిగిందని ధర్మారం ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# శ్రీరాములపల్లిలో బాలవికాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ఇల్లందకుంట, జూలై 31 (ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, హనుమకొండ లక్ష్మీనరసింహ లూమినస్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ శిబిరంలో గ్రామస్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య--రవికుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రతిరోజూ తగిన మోతాదులో నీరు తాగడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని సూచించారు. హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ తేజస్విని మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గర్భాశయ సంబంధిత సమస్యలు, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిబిరంలో షుగర్, రక్తపోటు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో బాలవికాస్ సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా, వైద్యులు డాక్టర్ సంకీర్తన, పీఆర్వో బిక్షపతి, సంపత్ రెడ్డి, రాజేష్, సిబ్బంది, ఉపసర్పంచ్ ఇంగ్లే లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి సుమలత, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకురాలు గొడుగు మానస, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ సర్వసభ్య సమావేశం..

## - 38 అంశాలపై సభ్యుల ఏకగ్రీవ ఆమోదం



జమ్మికుంట, జూలై 31 (ప్రజాజ్యోతి ): జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో 38 అభివృద్ధి అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవ ంగా ఆమోదించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్యాలయ వాహనాల మరమ్మతులు, శ్రీరామ ఆస్పత్రి నుంచి హోటల్ నరసయ్య ఇంటి వరకు డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీరు నిలిచే ప్రాంతాల్లో ఆర్‌సీసీ పైపుల కొనుగోలు, తాగునీటి లీకేజీల నివారణ, బ్లేడ్ ట్రాక్టర్, జేసీబీ, లాడర్ మరమ్మతులు, వినాయక చవితి నిమజ్జనానికి క్రేన్ల అద్దె, జనరేటర్, స్టేజ్ ఏర్పాటు, రోడ్లపై గుంతల పూడ్చివేత, మున్సిపల్ కార్యాలయంలో సీసీ కెమెరాలు, ఇంటర్‌కామ్, టీవీ ఏర్పాటు వంటి ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అదేవిధంగా గాంధీ చౌక్‌లో జాతీయ జెండా స్తంభం మరమ్మతులు, జెండా ఆవిష్కరణకు రూ. 1 లక్ష, వీధి దీపాల కోసం పీసీబీఎస్ సెన్సార్లు, ఎల్‌ఈడీ లైట్లు, ఇతర సామగ్రి కొనుగోలుకు రూ. 10 లక్షలు, పట్టణ అభివృద్ధిలో భాగంగా మొక్కల కొనుగోలు, డ్రైనేజీ నిర్మాణం తదితర అంశాలను కూడా కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో వైస్ చైర్మన్ జావిద్, మున్సిపల్ కౌన్సిలర్లు, మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వార్డు సమస్యల పరిష్కారంలో బాకం సాయికిరణ్ చొరవ



సుల్తానాబాద్, జూలై 31 ( ప్రజా జ్యోతి): భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆరో వార్డులో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణతో కలిసి వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ శుక్రవారం పర్యటించారు. వరద నీటి నిల్వలు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ ప్రధాన రహదారి నుంచి వస్తున్న వరద నీటిని జేసీబీతో మళ్లించి తక్షణ ఉపశమనం కల్పించారు. సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు దోమలు, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆరో వార్డులోని అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాకం సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి కిరణ్, మామిడిపల్లి శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది ఆరేపల్లి వెంకటేష్, ఆరేపల్లి హేమన్‌రాజ్ పాల్గొన్నారు.



# విద్యా సేవలకు గుర్తింపుగా హెచ్‌ఎం దామెర సుధాకర్‌కు ఘన సన్మానం



జమ్మికుంట, జూలై 31 (ప్రజాజ్యోతి ): జమ్మికుంట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విశిష్ట సేవలందించి పదవీ విరమణ చేసిన దామెర సుధాకర్‌కు శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. నాలుగు దశాబ్దాలపాటు విద్యార్థుల అభ్యున్నతి, క్రమశిక్షణ, నాణ్యమైన విద్య కోసం చేసిన సేవలను పలువురు ప్రశంసించారు. సహచర ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, భవిష్యత్తులోనూ సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి, సుంకరి యాదయ్య, పొంతటి రవీందర్, ఎం.ఏ. రషీద్, కొంగల కుమార్, మారేపల్లి అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసాల రామస్వామి మాట్లాడుతూ, ఒక ఉపాధ్యాయుడి సేవలు పాఠశాలకే పరిమితం కావని, మంచి విద్యార్థులను తీర్చిదిద్దడం ద్వారా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. దామెర సుధాకర్ సేవలు జమ్మికుంట విద్యా చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని కొనియాడుతూ, ఆయురారోగ్యాలతో సంతోషకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# యూనిఫాం కుట్టే కేంద్రాలు నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## - మెప్మా పీడీ స్వరూప రాణి



జమ్మికుంట, జూలై 31 (ప్రజాజ్యోతి ): జమ్మికుంట, హుజూరాబాద్ మెప్మా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల యూనిఫాం కుట్టే కేంద్రాలను మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూనిఫాం కుట్టే టైలర్లకు స్వయంగా సూచనలు చేస్తూ, 12 నాణ్యత ప్రమాణాలను పాటించి విద్యార్థులకు మెరుగైన యూనిఫాంలు అందించాలని సూచించారు. వెల్ఫేర్ పాఠశాలలకు వెంటనే యూనిఫాంలు అందించాలని, ఆగస్టు 10వ తేదీలోగా అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ పూర్తిచేయాలని ఆదేశించా రు. ఈ సందర్భంగా స్వయంగా స్టిచ్చింగ్ చేసి టైలర్లకు మెలకువలను వివరించారు. అనంతరం నిర్వహించిన ఆర్పీ, ఓబీల సమీక్ష సమావేశంలో బ్యాంక్ లింకేజ్, కొత్త సంఘాల ఏర్పాటు, చీరల పంపిణీ, సంఘ సభ్యుల ఆధార్ సీడింగ్ తదితర పెండింగ్ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శ్రీవాణి, టీఎల్ఎఫ్ ఓబీలు, సీఎల్ఆర్పీలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎగువమనేరుకు జలకళ



గంభీరావుపేట జూలై 31 (ప్రజా జ్యోతి):రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరుకునాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నర్మాల ఎగువ మానేరుకు కామారెడ్డి జిల్లా పాల్వంచ వాగు, సిద్దిపేట జిల్లా కూడలి వాగుల నుంచి వరద నీరు భారీగా చేరుతుండట ంతో ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం రెండు టీఎంసీల పూర్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో 0.761 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పాల్వంచ వాగు ద్వారా సుమారు 2 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. వర్షాలు ఇదే విధంగా కొనసాగితే ప్రాజెక్టు మరింత వేగంగా నిండే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నుస్తులపూర్ లో హరితహారం కార్యక్రమం



తిమ్మాపూర్ జూలై 31 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు నాయకత్వంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించబడింది.పచ్చని నుస్తులాపూర్ నిర్మాణమే లక్ష్యంగా, పర్యావరణ పరిరక్షణ పట్ల తన అంకితభ ావాన్ని చాటుతూ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు స్వయంగా మొక్కలు నాటి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు నూనె సురేష్, వంగల శ్రీనివాస్ రెడ్డి,గొగూరి నర్సింహారెడ్డి అంజలి,దాడి మొండయ్య,దొంత హరిత రొడ్డ అనిల్,అవుల నర్సయ్య,సిరిగినేని కొండల్‌రావు, స్వరూప కొండయ్య , అలువల రాజేంద్ర ప్రసాద్, నగ్మా నౌషీన్ నిసార్, గ్రామ ప్రజలు,యువకులు గ్రామపంచాయతీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజీవ్ యువవికాసం ఎప్పుడో..!

- రెండేళ్లు గడిచినా యువతకు అందని రుణాలు
- కరీంనగర్ జిల్లాలో 57,965 మంది దరఖాస్తుదారుల నిరీక్షణ





కరీంనగర్, జూలై 31 (ప్రజాజ్యోతి ): నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రూ.6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ, రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి నియోజకవర్గంలో 4 వేల నుంచి 5 వేల మంది యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకాన్ని అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి ఆర్థిక అండగా ఈ పథకం నిలుస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, 2025 జూన్ 2న రుణాల పంపిణీ ప్రారంభిస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడా లబ్ధిదారులకు రుణాలు అందలేదని యువత ఆరోపిస్తోంది.

**రెండేళ్లు గడిచినా ముందుకు కదలని పథకం :**

స్వయం ఉపాధి సాధించాలనే ఆశతో వేలాది మంది నిరుద్యోగ యువత ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు వివరాలు తదితర పత్రాలు సమర్పించి, ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం ఖర్చులు చేసి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే, రెండేళ్లు గడుస్తున్నా రుణాల మంజూరుపై ఎలాంటి పురోగతి కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోనే 57,965 మంది యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారు. పథకం అమలులో జాప్యంతో నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, ఇప్పటికే దరఖాస్తు చేసిన అర్హులైన యువతకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పథకం అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చి, ఆలస్యం లేకుండా నిధులు విడుదల చేయాలని నిరుద్యోగ యువత కోరుతోంది.

# వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో...

## - బాధితులకు ప్రభుత్వ సహాయంకు హామీ



ధర్మారం, జూలై 31 (ప్రజా జ్యోతి):భారీ వర్షాలతో దెబ్బతిన్న నిరుపేద కుటుంబాల ఇళ్లను ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు ధర్మారం ఎంపీడీవో సుమలత తెలిపారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు శు క్రవారం ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో కూలిపోయిన ఇళ్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని పలు నిరుపేద కుటుంబాలకు చెందిన పాత గూన పెంకుటిళ్లు పాక్షికంగా కూలిపోయాయి.సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను తాత్కాలికంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తరలించి పునరావాసం కల్పించారు.ఈ విషయాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మండల అధికారులను గ్రామానికి పంపించాలని ఆదేశించారు.దీంతో ఎంపీడీవో సుమలత గ్రామాన్ని సందర్శించి కూలిన ప్రతి ఇంటిని పరిశీలించి,బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హులైన బాధితులకు అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్, జీపీఓ ఎల్లయ్య బాధిత కుటుంబాల వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరి, పత్తి పంటలను పరిశీలించిన టీఆర్వీకే శాస్త్రవేత్త డా. పి. మధుకర్ రావు



గంగాధర జూలై 31: (ప్రజా జ్యోతి):
తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్త మరియు సమన్వయకర్త డా. పి. మధుకర్ రావు గంగాధర మండలంలోని కొండన్నపల్లి, గర్శకుర్తి గ్రామాలలో పలువురు రైతుల పొలాలను సందర్శించి వరి, పత్తి పంటల పరిస్థితిని పరిశీలించరు.

ఈ కార్యక్రమంలో రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

**పంటల పరిశీలన**

కొండన్నపల్లి గ్రామంలో వరి పొలాలను పరిశీలించిన సందర్భంగా కాండం తొలిచే పురుగు ఆశించిన స్థాయిలో కనిపించడంతో రైతులు తరచుగా పంటను పరిశీలిస్తూ సమీకృత పురుగు యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో వ్యవసాయ శాఖ మరియు విశ్వవిద్యాలయ సిఫార్సుల మేరకు పురుగుమందులను వినియోగించాలని తెలిపారు.

**రైతులకు శాస్త్రవేత్త సలహాలు మరియు సూచనలు:**

అదేవిధంగా వరి పంటలో జింక్ లోపం లక్షణాలు గమనించారు. ఈ లోపం కారణంగా మొక్కల ఎదుగుదల తగ్గి దిగుబడిపై ప్రభావం పడుతుందని పేర్కొంటూ, రైతులు సిఫార్సు చేసిన మోతాదులో జింక్ సల్ఫేట్‌ను వినియోగించి లోపాన్ని సరిచేయాలని సూచించారు.పత్తి పొలాలలో మీలీ బగ్ మరియు ఆఫిడ్ ఉధృతి గమనించారు. రైతులు పొలాలను నిరంతరం పరిశీలిస్తూ ప్రారంభ దశలోనే సమీకృత పురుగు నివారణ చర్యలు చేపట్టాలని, మిత్రకీటకాలను సంరక్షిస్తూ అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను ఉపయోగించాలని సూచించారు .ఇటీవలి వర్షాల కారణంగా కొన్ని పత్తి పొలాల్లో నీరు నిల్వ సమస్య ఉన్నట్లు గుర్తించారు. పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే బయటకు పంపే విధంగా కాలువలు ఏర్పాటు చేయాలని, లేకపోతే వేర్ల దెబ్బతిని మొక్కల పెరుగుదల మందగించడం, పోషకాలు కోల్పోవడం మరియు తెగుళ్లు వచ్చే అవకాశాలు పెరుగు తాయని రైతులకు వివరించారు.అనంతరం గర్శకుర్తి గ్రామంలో రావెప్ విద్యార్థులతో కలిసి వరి, పత్తి పంటలను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా చర్చించి పంటల నిర్వహణపై శాస్త్రీయ సూచనలు అందించారు. ఈ సందర్భంగా క్లీన్‌రైజ్ మైక్రోబియల్ కన్సార్టియంతో వరి నారు రూట్ డిప్పింగ్ పద్ధతిపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. నారు నాటే ముందు మైక్రోబియల్ ద్రావణంలో వేర్లను ముంచడం వల్ల వేర్ల పెరుగుదల మెరుగుపడి, నేలలో ఉపయోగకర సూక్ష్మజీవుల సంఖ్య పెరగడంతో పాటు పోషకాల వినియోగ సామర్థ్యం అధికమై, పంట ఆరోగ్యంగా ఎదిగి మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డా. పి. మధుకర్ రావు మాట్లాడుతూ, ప్రస్తుత వాతావర ణ పరిస్థితుల్లో రైతులు పొలాలను తరచూ పరిశీలి ంచడం, పోషక లోపాలను సకాలంలో సరిచేయడం, పురుగులు మరియు తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పంటలకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, స్థానిక రైతులు మరియు రావెప్ విద్యార్థులు అర్జున్, రామ్ శశాంక్, ప్రణయ్, జితేందర్, శివశంకర్, దినేష్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

-బియ్యం బస్తా తో పాటు వెయ్యి రూపాయల నగదు అందజేత

- సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్



కొనరావుపేట, జూలై.31(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన మోకనపల్లి రాజేశం,ఇటీవలే మృతి చెందగా సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగడ సానుభూతి తెలుపుతూ 25 కిలోల బియ్యం తో పాటు వెయ్యి రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ పాలక వర్గం ఎప్పుడు అండగా నిలుస్తుందని కష్టకాలంలో ప్రతి కుటుంబానికి తోడుగా ఉంటామని తెలిపారు. లబ్ధిదారులు బియ్యం అందజేసిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మొకనపెల్లి బాలరాజు, జిపిఓ కనకయ్య, గ్రామస్తులు మోకాన పెల్లి బాలయ్య, పాల్గొన్నారు.

# విద్యార్థులతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి -- కలెక్టరేట్ ముట్టడి**

**- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**

కరీంనగర్ టౌన్ జులై 31( ప్రజా జ్యోతి ) జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ వద్ద బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం , బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథాతథంగా అమలు చేయాలని, విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు పూర్తిచేసిన వేలాది మంది విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు వచ్చినా, విదేశీ ఉన్నత విద్యకు ఎంపికైనా, సర్టిఫికెట్లు లేక భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తరచూ జీవోలు జారీ చేస్తూ విద్యార్థుల్లో గందరగోళం సృష్టించడం సరైన విధానం కాదని, గత 18 సంవత్సరాలుగా అమలవుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి, ఫీజు బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమా మహేశ్వర్,మహిళ విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నంబా, బీసీ యువజన జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొని శ్రీనివాస్,జిల్లా సంయుక్త కార్యదర్శి నరాల శ్రీకాంత్,బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వట్టి మల్ల. నిమ్మ పెల్లి మూలవాగు సందర్శన




**కోనరావుపేట, జూలై.31(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం వట్టిమల్ల నుండి నిమ్మపెల్లి వెళ్లే మూల వాగుపై ఉన్న వంతెన గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వంతెన కొట్టుకపోవడంతో వేములవాడ డిఎస్పి ఎ శ్రీనివాసులు, చందుర్తి సిఐ కె రవీందర్, కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రజల భద్రత దృశ్య వంతెనకు ఇరువైపులా భారీ కేడ్లను అడ్డంగా ఏర్పాటుచేసి వాహనాలు ప్రజలు వరద ప్రవాహాన్ని దాటకుండా చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున మునిగిపోయిన వంతెనలు వాగులను దాటవద్దని సూచించారు. ప్రజలు ప్రత్యామ్నాయ రహదారులను వినియోగించుకోవాలని కోరారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ 24/7 పనిచేస్తూనే ఉంటుందని తెలిపారు.

# గ్రామపంచాయతీ నిధులతో విద్యుత్ బిల్లులు చెల్లించబోం..

## – కోనరావుపేట మండల సర్పంచుల ఏకగ్రీవ తీర్మానం




**కోనరావుపేట, జూలై.31(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండల సర్వసభ్య సమావేశంలో గ్రామపంచాయతీల ఆర్థిక సమస్యలు ప్రధాన చర్చగా మారాయి. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచులు వీధి దీపాలు, బోరు మోటార్ల విద్యుత్ బిల్లులను గ్రామపంచాయతీ నిధుల నుంచి చెల్లించబోమని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు ఎంపీడీవో స్నిగ్ధకు వినతిపత్రం అందజేశారు. అలాగే గ్రామపంచాయతీలపై జీపీడీపీ (ఉపాధి) నిబంధనలను వర్తింపజేయవద్దని వినతిలో కోరారు. గ్రామపంచాయతీలకు తగిన నిధులు లేకపోవడంతో అభివృద్ధి పనులు, నిర్వహణ భారంగా మారిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆగస్టు 1, 2 తేదీల్లో కరీంనగర్‌లో 'బిల్డ్ ఎక్స్‌పో – 2026'

## – ఆధునిక నిర్మాణ ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనే లక్ష్యం.

## – ఏసీసీఈఐ ప్రతినిధులు

**కరీంనగర్ టౌన్ జులై 31 (ప్రజా జ్యోతి )** భవన నిర్మాణ రంగంలో వస్తున్న నూతన పరిజ్ఞానం, ఆధునిక ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కరీంనగర్ లోని ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 1, 2 తేదీలలో 6వ 'బిల్డ్ ఎక్స్‌పో – 2026' నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా (ఏసీసీఈఐ) కరీంనగర్ సెంటర్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ చైర్మన్ నల్ల లక్ష్మయ్య, ఎక్స్‌పో కన్వీనర్ పాక పావన కృష్ణ, సెక్రటరీ సబ్బని శ్రీనివాస్ స్పాన్సర్‌షిప్ కమిటీ హెడ్ వేల్పుల శ్రవణ్, మాట్లాడుతూ, ఉదయం 9:30 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు. ఇల్లు నిర్మించుకునే సామాన్య ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తుల ఎంపిక, ఆధునిక నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ వేదిక ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతీ రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ బిల్డ్ ఎక్స్‌పోను ఈసారి ఆరోసారి ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. భవన నిర్మాణానికి అవసరమైన ఫౌండేషన్ నుంచి ఇంటీరియర్ వరకు అన్ని రకాల ఉత్పత్తులు ఒకే ప్రాంగణంలో లభిస్తాయని స్పష్టం చేశారు. స్టీల్, సిమెంట్, పెయింట్స్, హార్డ్‌వేర్,



ప్లైవుడ్, లామినేట్స్, లిఫ్టు, వాటర్ ప్రూఫింగ్ కెమికల్స్, ఎలక్ట్రికల్, శానిటరి ఉత్పత్తులు, యూపీవీసీ విండోస్, పీటీ స్లాబ్ టెక్నాలజీతో పాటు దేశంలోని ప్రముఖ కంపెనీల ప్రతినిధులు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు ఉచితంగా సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మంచిర్యాల, వరంగల్, సిద్దిపేట, మహబూబ్‌నగర్ ప్రాంతాల సివిల్ ఇంజనీర్లు, ఆర్కిటెక్టు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఎక్స్‌పోకు ప్రవేశం ఉచితమని, సందర్శకులకు లక్కీ కూపన్లు కూడా అందజేస్తామని వివరించారు.

ఈ సమావేశంలో కో-కన్వీనర్లు కోలఅన్నారెడ్డి, గడ్డం హరికిషన్, కోశాధికారి వేణుమాధవ్, ప్రతినిధులు అనిల్, ప్రమోద్, రంజిత్ కుమార్, రాజగోపాల్, ప్రశాంత్, జి.వెంకటకిషన్, గొల్లపల్లి వెంకటేష్, ఫణిందర్, జగదీష్, ప్రవీణ్ చారి, పి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాసా బాసగా సమీక్ష సమావేశం

## – సమస్యలపై ప్రశ్నించిన సర్పంచులు



**కోనరావుపేట, జూలై.31(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి అభివృద్ధిపై సమీక్షా సమావేశం రసాభాసాగా జరిగింది. కోనరావుపేట మండల అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని మండల ప్రత్యేకాధికా రి, జెడ్పీ డిప్యూటీ సీఈవో లక్ష్మీనారాయణ, అధ్యక్షత నా శనివారం జరిగింది. సమావేశంలో వివిధ శాఖ నఅధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ సమస్యలపై సర్పంచులు ప్రశ్నించారు. సర్వేనెంబర్ 211లో రైతులకు పట్టాలు లేక యూరియా రావడంలేదని,. గతంలో పట్టాలుండగా నాలుగేళ్ల క్రితం తొలగించారని వెంటనే ఆ భూ సమస్య పరిష్కరించాలని రెడ్డితండా సర్పంచ్ బానోత్ నరేశ్ కోరారు. గ్రామంలో విద్యుత్ సంచాయతీ కరెంట్ గ్రామంలో విద్యుత్ స్తంభాలు మంజూర్తై ఆరు నెలలవుతున్నా ఇప్పటివరకు వేయలేదని మామిడిపల్లి సర్పంచ్ లక్ష్మారెడ్డి, అన్నారు. గ్రామపంచాయతీ వీధిలైట్ల కరెంట్ బిల్లులకు కూడా గృహజ్యోతి లాగా రాయితీ ఇవ్వాలని రాజన్న గొల్లపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం, కోరారు. గతంలో ఉన్న జీపీల విద్యుత్ బకాయిలు కూడా ఇప్పుడు చెల్లించమంటే జీపీలో డబ్బులు లేవని, డీజిల్ కి కూడా డబ్బులు లేవని మండిపడ్డారు. ధర్మారం సర్పంచి బాలాజీ, మాట్లాడుతూ మండలంలో 107 ఇందిరమ్మ ఇల్లు మంజూరుకాగా ధర్మారంలో నేను ప్రతిపక్ష పార్టీలో ఉన్నందున ఒక్కటి కూడా ఇవ్వలేదని సర్పంచ్ బాలాజీ, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికార పార్టీ సర్పంచులకు, బీఆర్ఎస్, బీజేపీ సర్పంచులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం జెడ్పీ డెప్యూటీ సీఈవో మాట్లాడుతూ అధికారులు, సర్పంచులు సమన్వయంగా ఉండాలని ప్రజా ప్రతినిధుల సమస్య లు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహశల్దార్ వరలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, ఎంపీడీవో స్నిగ్ధ, అన్ని గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత కక్షతో గంజాయి కేసులో ఇరికింపు

## – ఈగల్ టీం కానిస్టేబుల్ అరెస్ట్..



**కరీంనగర్ క్రైం, జూలై 31, (ప్రజాజ్యోతి):** వ్యక్తిగత కక్షలను తీర్చుకునేందుకు గంజాయి కేసులో అమాయకుడిని ఇరికించే ప్రయత్నం చేసిన ఘటన కరీంనగర్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సీతారాంపూర్ లోని సాయిరాం నగర్‌లో నివాసం ఉంటున్న తెలంగాణ స్పెషల్ పోలీస్ టీంకు చెందిన కానిస్టేబుల్ మెడబోయిన నాగరాజు ఇంటిపై కొత్తపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అతని వద్ద నుంచి 370.96 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తోదేటి శ్రీనివాస్‌తో నాగరాజుకు గతంలో పరిచయం ఉంది. అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డితో భూ వివాదం కొనసాగుతుండటంతో, అతడిని ఎలాగైనా క్రిమినల్ కేసులో ఇరికించి జైలుకు పంపాలనే ఉద్దేశంతో కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కుట్రలో భాగంగా తోదేటి శ్రీనివాస్, సదానందం, అశోక్, ఆకాష్‌లతో కలిసి వరంగల్ నుంచి గంజాయిని తెప్పించి, శ్రీనివాస్ రెడ్డికి చెందిన లిఆగ్రోస్ రైతు సేవా కేంద్రం (ఎరువుల దుకాణం)లిలో సుమారు ఒక కిలో గంజాయిని రహస్యంగా ఉంచినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం చిగురు మామిడి పోలీసులకు సమాచారం అందించి, శ్రీనివాస్ రెడ్డిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు అయ్యేలా చేసినట్లు విచారణలో తేలిందన్నారు. తెప్పించిన గంజాయిలో మిగిలిన 370.96 గ్రాముల గంజాయిని నాగరాజు తన ఇంట్లో దాచిపెట్టగా, కొత్తపల్లి పోలీసులకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాలుగు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మెడబోయిన నాగరాజుపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 469/2026 కింద ఎన్‌డీపీఎస్ చట్టం 1985లోని సెక్షన్ 8(సి) ఆర్ /డబ్లు 20(బి)(టుు)(ఏ) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కుట్రలో పాల్గొన్న ఇతరుల పాత్రపై కూడా పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు.

# సమాజ సేవలో విక్టరీ యూత్



**కోనరావుపేట, జూలై 31.(ప్రజాజ్యోతి)** మండలంలోని మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయం ఆవరణలో విక్టరీ యూత్ క్లబ్ సభ్యులు శుక్రవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1994వ సంవత్సరంలో కుల మతాలకు అతీతంగా యూత్‌ను ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగానే సమాజ సేవలో ముందుండి, ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడు అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. ఇక్కడ యూత్ సభ్యులు తిరుపతి రెడ్డి, కుంటయ్య, వేణుగోపాల్, నాగరాజు, మహేందర్, బీరయ్య, శ్రీనివా[స్రెడ్డి, రహిత్, రహిమ్, అంజనేయులు, మల్లేశం, బీరయ్య, తిరుపతి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# పరామర్శ



**కొనరావుపేట, జూలై.31(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గడ్డం రత్నాకర్ రెడ్డి, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఆయనను పరామర్శించరూ. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# “సర్”పైనఆర్డీఓకార్యాలయంలో అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ సమీక్ష సమావేశం

## “సర్” ప్రక్రియలో ప్రతిఒక్కరు భాగ స్వాములుకావాలని,సంబంధితపత్రాలనుబీఎల్ఓలకు అందించిసహకరించాలని ఆర్డీఓ విజ్ఞప్తి

## కె.ఎస్.బి.కుమారి,ఆర్.డి.ఓవేము లవాడ



**వేములవాడ,జులై,31:ప్రజాజ్యోతి.**“సర్”గడువు ఆగస్టు 3వతేదీతో ముగి స్తుందనీ,అర్హులైనప్రతిఓటరుత ప్పిపోకుండఓట ఎనమోదుచ ేసుకోవాలని,”సర్”ప్రక్రియ గడువు చివరి నిముషం వరకు ప్రతిఒక్కరు భాగస్వాములుకావాల నిఈరోజువేవ ులవాడఆర్డీ ఓకార్యాలయలోజరిగినఅఖిలపక్షనేతలసమీక్షసమావేశంలోఆర్డీఓ,కె .ఎస్.బి.కుమారిఆన్నారు.ఓటుమనహక్కు–మనబాధ్యతఅని, ఓటునమ ోదుకుసంబం ధితపత్రాలనుగడువులో పున,బీఎల్ఓ, లకుఅందించిసహకరించాలని ,వేములవా డనియోజకవర్గంల ోమొత్తం2, 29,132మందిఓట ర్లకుగానునేట ివరకు2,01, ం487మందిఓటునునమోదు చే సుకున్నారని ,87.93 శాతం న మోదు కావడం జరిగిందని, “సర్”ప్రక్ర ియసంపూర్ణ ంగా,పారదర్శకంగాజరుగుటకుగాను గడువులోప్పునప్రతిఒక్కరు భాగస్వాములుకావాలని,కృషి చే యాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు. సమావేశంలోఅఖిలపక్ష నేతలువి.నిత్యానం దరావుకాంగ్రె స్,పొ లాం నరేందర్,బీఆర్ఎస్,చిం తలకోటి.రా మస్వామిగౌడ్,టి.డి.పి,పిన్నింటిహన్మాండ్లుబీజేపిలతోపాటుగాశ్రావ ణ్ఎన్నికలసీనియర్అసిస్టెంట్,తదితరులు పాల్గొన్నారు.

# టాక్సీ ఓనర్స్ డ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ, మైసమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు

## –బోనాల వేడుకకు . ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,జులై,31:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలో టాక్సీ ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ బద్ది పోచమ్మ మరియు మైసమ్మ అమ్మవారికి బోనాల మహోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురపాలక చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల ఉత్సవాల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు.. ఏటా ఆనవాయితీగా బోనాల వేడుకలను ఇంతటి భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఎంతో శు భపరిణామమని కొనియాడారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని, పట్టణంలోని వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య తదితర రంగాలన్నీ సస్యశ్యామ లం గా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయ ురారోగ్యాలతో, పిల్లపాపలతో ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని ఆ తల్లిని మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు తెలిపారు. తనను గౌరవప ూర్వకంగా ఆహ్వానించిన టాక్సీ ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసి యేషన్ కమిటీ నిర్వాహకులకు, సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ ఎల్లా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి, బిఆర్ఎస్ నాయకులు గజనందరావు, అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



## డిసెంబర్ లోగా 'అమృత్' పనులు పూర్తి చేయాలి: సీడీఎంఏ అధికారిణి శ్రీదేవి

-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మున్సిపల్ శాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారిణి

- హాజరైన కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.



కరీంనగర్ కార్పొరేషన్, జూలై 31(ప్రజాజ్యోతి ):- కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 'అమృత్' పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి డిసెంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి టి శ్రీదేవి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం నుంచి వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. అమృత్ పథకం ద్వారా జరుగుతున్న తాగునీటి సరఫరా అభివృద్ధి పనులు, చేపట్టబోయే యూజీడి తదితర పనుల వారిగా పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో అమృత్ పథకం కింద మంజూరైన పనుల వివరాలతో పాటు వాటి పురోగతి, ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న నీటి సరఫరా పనుల స్థితిగతులను వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ పరిపాలన అధికారి శ్రీదేవి మాట్లాడుతూ... అమృత్ పథకంలో చేపట్టిన నీటి సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కూడ ప్రారంభం చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు పనుల్లో అలసత్వం వహించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థకు ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, డీఈ శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్--౩XX విజయవంతం: 63 మంది బాల కార్మికులకు విముక్తి!



జగిత్యాల టౌన్, జూలై 31 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--౩XX విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో 63 మంది బాల కార్మికులను రక్షించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై 26 కేసులు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. బాల కార్మికులు లేదా తప్పిపోయిన చిన్నారుల సమాచారం ఉంటే వెంటనే 1098 లేదా డయల్ --100 కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# వేములవాడ పురపాలక సర్వసభ్య సమావేశంలో 36 ఎజెండా అంశాలకు ఆమోదం

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం




వేములవాడ,జులై.31:ప్రజాజ్యోతి.వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి రూపొందించిన 36 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టగా, పాలకవర్గ సభ్యులందరూ సమగ్రంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం అనంతరం చైర్మన్ పుల్కం రాజు మీడియాతో మాట్లాడుతూ కౌన్సిల్ నిర్ణయాలు, పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ?రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ తరఫున చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా పేరుగాంచిన ఇండోర్ నగరాన్ని సందర్శించేందుకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను తీసుకెళ్లాలని కౌన్సిల్‌లో తీర్మానించినట్లు చెప్పారు. అక్కడి చెత్త నిర్వహణ విధానాలు, తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, పచ్చదనం వ్యర్థాల నుంచి ఎరువుల తయారీ వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడమే ఈ అధ్యయన యాత్ర ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ?ఈ కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులను ప్రశ్నించారని, దీనిపై వెంటనే స్పందించిన చైర్మన్.. అక్రమ కట్టడాలు చేపడుతున్న వారికి మున్సిపల్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేసి, పూర్తి విచారణ జరుపు తామని హామీ ఇచ్చారు. అలాగే కొన్ని వార్డుల్లో ఏళ్లుగా వేధిస్తున్న హద్దుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.?స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అందులో భాగంగా ఇటీవల రూ. 2.60 కోట్లతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించుకున్నామని గుర్తుచేశారు. కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడానికి ముందే రూ. 15 కోట్ల నిధులతో పట్టణంలో వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు మంజూరు చేసి శరవేగంగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ?ఒక్కరిద్దరూ కౌన్సిలర్లు ప్రతిపక్షంలో ఉన్నామనే భావనతో కౌన్సిల్ సమావేశాలను కావాలని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో అనుభవించిన పదవులపై వారికి ఇంకా వ్యామోహం తగ్గలేదని చురకలు అంటించారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్లను కలుపుకొని పోతూ పట్టణాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజలు భాగస్వాములైతేనే పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని పుల్కం రాజు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ పాల్గొన్నారు.

# చెట్లు నాటడంలో. అన్ని గ్రామాల వాళ్లు .లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.




- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.

కాల్వ శ్రీరాంపూర్ జూలై 31 (ప్రజా జ్యోతి) చెట్లు నాటడంలో అన్ని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని చెట్లు నాటాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో. సర్పంచ్ మేకల లావణ్య జనార్దన్ రెడ్డి గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామంలో పలువురి సహకారంతో 30 వేల తో కొనుగోలు చేసిన మామిడి పనస. సపోటా. సుమారు 3 మొక్కలను పలువురు సర్పంచులతో కలిసి ఆయన శుక్రవారం రోజున మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు ట్రీ గార్డ్స్ కోసం గణపతి 3 వేల రూపాయలు విరాళం అందజేశారు. సర్పంచ్ మేకల లావణ్యనీ విరాళం అందజేసిన గణపతిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు. పలువురు సర్పంచులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సర్పంచులు బంగారు రమేష్. ఉపసర్పంచి జంగిలి తిరుపతి .మాజీ సర్పంచ్లు మాదాసి సతీష్ .శంకర్ గౌడ్. పచ్చిక రజిత. మల్లేష్. బోయిని చందర్. ఐలయ్య. ఉమ్మరెడ్డి .చంద్రకళ. సమ్మిరెడ్డి .కొండిల్ల అశోక్. సుజాత .స్వామి. నరసింహారెడ్డి. వీరేశం. లక్ష్మయ్య పాల్గొన్నారు.